# సదుపాయాల కల్పనకు కృషి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలి కాలనీలో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

ముషీరాబాద్, అక్టోబర్ 24: భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలికాలనీలో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న వరదనీటి పైపులైన్ నిర్మాణ పనులను గురువారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్తీల్లో మౌలిక సదుపాలు కల్పించడంతోపాటు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. కోట్లాది నిధులు తీసుకువచ్చి ముషీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. గతంలో చేయని విధంగా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు. ఇటీవల డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి పనులు చేపడుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో భోలక్‌పూర్ కార్పొరేటర్ గౌసుద్దీన్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం డీఈ సన్నీ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలికాలనీలో వరద నీటి పైపులైన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

## వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ స్పోర్ట్స్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ అప్లైడ్ న్యూట్రిషన్ కోర్సుల నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 1వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 6వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

## వివిధ కోర్సుల పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎంఆర్ఐ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎల్‌డీ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (హెచ్ఐ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఏఎస్‌డీ) తదితర కోర్సుల మూడో సెమిస్టర్ పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు.

## డిగ్రీ ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీకామ్, బీఎస్సీ తదితర కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నారు.

## వన్‌టైమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



జలమండలి అధికారులతో ఓటీఎస్ పథకంపై మాట్లాడుతున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, అక్టోబర్ 24: నీటి బిల్లులపై వన్‌టైమ్ సెటిల్మెంట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ కోరారు. వినియోగదారులు తమ పాతబకాయిలు ఉంటే ప్రభుత్వం చేపట్టిన వన్‌టైమ్ సెటిల్మెంట్ ద్వారా చెల్లించి వడ్డీ రాయితీని పొందాలని ప్రజలకు సూచించారు. అవకాశం అక్టోబర్ 31వరకు మాత్రమే ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీతాఫల్‌మండి వాటర్‌వర్క్స్ ఇన్‌చ్చార్జి మేనేజర్ భగవత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దండ పండితుడు శేషేంద్రశర్మ



సభలో మాట్లాడుతున్న తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గౌరీశంకర్

ముషీరాబాద్, అక్టోబర్ 24: ఆంధ్ర భాషా సాహిత్యాల్లో ఉద్ధండ పండితులు గుంటూరు శేషేంద్రశర్మ అని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్ అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా గురువారం మహాకవి గుంటూరు శేషేంద్రశర్మ సంస్మరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొని శర్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శర్మ కవిత్వం గ్రాంధికం అనిపించినప్పటికి ఆయన ప్రగతిశీల సామ్యవాద శీలి అని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వడ్లకొండ వెంకటరావు, తాళ్ళపాణి చక్రపాణి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



బస్తీవాసులతో మాట్లాడుతున్న మెట్టుగూడ కార్పొరేటర్ సునీత

అడ్డగుట్ట, అక్టోబర్ 24: ప్రజా సమస్యల పరిష్కారానికి అన్నివిధాలుగా కృషి చేస్తున్నామని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని హమాలీబస్తీలో డ్రైనేజీ సమస్య తలెత్తుతుందని సమాచారం అందుకున్న కార్పొరేటర్ జలమండలి అధికారులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ బస్తీవాసులకు హామీ ఇచ్చారు. జలమండలి డీజీఎం వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో అరాచక పాలనను కట్టడి చేయాలి



సమావేశంలో కిషన్ కన్నయ్య పాల్, రాష్ట్ర అధ్యక్షుడు సింహాద్రి

చిక్కడపల్లి, అక్టోబర్ 24: జాతీయ స్థాయిలో కొనసాగుతున్న అరాచక పాలనను కట్టడి చేయాల్సిన అసవరం ఉందని సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సమావేశం నిర్వహించారు. సింహాద్రి, పార్టీ అడ్వొకేట్ ఫోరం జాతీయ అధ్యక్షుడు కిషన్ కన్నయ్యపాల్ మాట్లాడుతూ పాలకులు రాజ్యాంగ వ్యతిరేకంగా ఆర్థిక అసమానతలు పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు. నేడు అన్నిరంగాల్లో రెండు, మూడు కులాలు మాత్రమే శాసిస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శులు అక్కాల బాబుగౌడ్, శ్రీహరిముదిరాజ్, నిమ్మతోట వెంకటేశ్వర్లు, తాటికొండ వెంకటరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేయూ సదస్సుకు బయల్దేరిన నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: కాకతీయ యూనివర్సిటీలో జరిగే తెలంగాణ యూనివర్సిటీల మాదిగ విద్యార్థుల సదస్సుకు ఓయూ నుంచి నాయకులు తరలివెళ్లారు. ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ ఆధ్వర్యంలో బయల్దేరిన బృందానికి ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఓయూ యూజీసీ డీన్ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, డాక్టర్ కొండా నాగేశ్వర్ జెండాఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు జనపాల మహేశ్, రాజు, చెడిపల్లి రఘువరన్, ఎడెల్లి అజయ్, పరుశురాం, ఆదిత్య, మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ వీసీకి శుభాకాంక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: ఉస్మానియా యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ ఎం.కుమార్‌ను ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాట్లాడుతూ.. వందేళ్లకుపైగా ఓయూ చరిత్రలో నూతన శకానికి నాంది పలుకుతూ మొట్టమొదటి దళిత వీసీగా నియమితులవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్, ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్, నాయకులు రాజు, తిప్పారపు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## అనుమతి లేని నిర్మాణాలపై కఠిన చర్యలు



రిసాలబజార్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాన్ని కూల్చివేస్తున్న బోర్డు ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది

బొల్లారం, అక్టోబర్ 24: అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని కంటోన్మెంట్ బోర్డు చీఫ్ ఇంజినీర్ ఉమాశంకర్ హెచ్చరించారు. గురువారం ఎనిమిదో వార్డు పరిధిలోని రిసాలబజార్‌లో ఓ భవన యజమాని అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతన్న మూడో అంతస్తు నిర్మాణాన్ని బోర్డు ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారు. భవిష్యత్తులో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కూల్చివేతల్లో బోర్డు ఇంజినీరింగ్ అధికారులు ఫణికుమార్, కృష్ణకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ అన్నారు. డివిజన్‌లోని అంబర్‌నగర్ శకుంతల స్కూల్ లైన్‌లో నూతనంగా సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆమె గురువారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీపడకూడదని చెప్పారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: ఓయూ వీసీగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ కుమార్‌ను కాంట్రాక్ట్ అధ్యాపకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఔటా-సి, యూటీఏసీ-టీఎస్ ఆధ్వర్యంలో అధ్యాపకులు వీసీని సన్మానించారు. నాయకులు పరశురాం, జితేందర్‌రెడ్డి, రాందాస్‌నాయక్, వినీతా పాండే, తిరుపతి, రవికుమా ర్, మోడెం రవి, అశోక్, పరమేశ్, విజయ్‌కాంత్, అంబటి శ్రీనివాస్, బాలకోటినాయక్ పాల్గొన్నారు.

## 26న వార్షిక సర్వసభ్య సమావేశం

అమీర్‌పేట్, అక్టోబర్ 24: ఈనెల 26న ఎస్ఆర్‌నగర్ వయోధికుల మండలి వార్షిక సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత కార్యవర్గం పదవీ కాలం ముగుస్తుండడంతో నూతన కార్యవర్గం ఎంపికకు శనివారం జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మండలి అధ్యక్షుడిగా మాణిక్‌రావు పాటిల్ వార్షిక నివేదికను, కోశాధికారి వార్షిక ఆడిట్ నివేదికను సమర్పించడం జరుగుతుందని మండలి కార్యదర్శి యాదగిరి వెల్లడించారు.

## శ్మశానవాటిక అభివృద్ధికి కృషి



అడ్డగుట్ట, అక్టోబర్ 24: సత్యహరిశ్చంద్ర శ్మశానవాటిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి అన్నారు. గురువారం నార్త్ లాలాగూడ ఇంద్రానగర్‌కాలనీలోని సత్యహరిశ్చంద్ర శ్మశానవాటిక ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్కమధు, శ్రీనివాస్‌గౌడ్, అమర్ బాన్సోడే, ఎల్లయ్య, దాసరి శ్రీనివాస్, దేవయ్య, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఠా జయసింహ జన్మదిన వేడుకలు



చిక్కడపల్లి, అక్టోబర్ 24: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తనయుడు, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బబ్లూ ఆధ్వర్యంలో సుందరయ్య పార్కులో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సేందర్భంగా అల్పాహారం పంపిణీ చేశారు. కార్ర్యమంలో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.వివేక్, ప్రధాన కార్యదర్శి వెంకట్‌స్వామిగౌడ్, నాయకులు పాల్గొన్నారు. పార్టీ నాయకుడు నితిన్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలో అల్పాహారం పంపిణీ చేశారు. భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయసింహను పల్లకిలో ఊరేగించారు.

### కేటీఆర్‌ను కలిసి జయసింహ

బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం కలిశారు.

ముషీరాబాద్: బీఆర్ఎస్ యూత్ విభాగం నేత ముఠ జయసింహ జన్మదినం సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఆ పార్టీ సీనియర్ నాయకుడు బొట్టు శ్రీనివాస్

## అవినీతికి పాల్పడిన ఐసెట్ కన్వీనర్‌పై చర్యలు తీసుకోవాలి



ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: అవినీతికి పాల్పడిన ఐసెట్ 2024 కన్వీనర్ ప్రొఫెసర్ నరసింహాచారిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐసెట్ 2024 నిర్వహణ కోసం ఉన్నత విద్యామండలి విడుదల చేసిన రూ.92.76 లక్షల్లో సుమారు రూ.30 లక్షల నిధులను నిబంధనలు పాటించకుండా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. పాఠాలు నేర్పాల్సిన ప్రొఫెసర్లే అవినీతికి పాల్పడడం దారుణమని అన్నారు. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరిపించాలని వారు ఈ సందర్భంగా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇతర సెట్‌ల నిర్వహణ తీరుపై ఉన్నతాధికారులు దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రుక్మత్ పాషా, వెంకటేశ్, శివ, పృథ్వీ, పవన్, సమీర్, వేణు, ఇంతియాజ్, మన్మాత్, షరీఫ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల (బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల ఆరో సెమిస్టర్ మేకప్ పరీక్షలను వచ్చే నెల 8వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## మహాధర్నాను జయప్రదం చేయాలి

చిక్కడపల్లి, అక్టోబర్ 24: మూసీ బాధితులకు అండగా నిలిచేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాను జయప్రదం చేయాలని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ధర్నాకు సంబంధించిన కరపత్రాలను గురువారం అరుంధతినగర్ బస్తీలో రత్నసాయిచంద్, శ్రీకాంత్, ఉమేశ్, ఆనంద్‌తో కలిసి ఆవిష్కరించారు.

## మహ్మద్‌గూడలో జలమండలి ఎండీ పర్యటన



మహ్మద్‌గూడలో జలమండలి ఎండీ అశోక్‌కు డ్రేనేజీ సమస్యను వివరిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, అక్టోబర్ 24: మహ్మద్‌గూడలోలో నెలకొన్న డ్రేనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. జలమండలి ఎండీ అశోక్‌తో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. జమ్‌జమ్ ఫంక్షన్ హాల్ ఎదురుగా తరచుగా మురుగు పొంగుతోందని కార్పొరేటర్ వివరించారు. దీంతో నూతన పైప్ లైన్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరగా ప్రణాళికలు రూపొందించాలని త్వరితగతిన సమస్య పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జలమండలి చీఫ్ జనరల్ మేనేజర్ ప్రభుగుప్త, జనరల్ మేనేజర్ వినోద్, మేనేజర్లు ప్రియాంక, నవ్య, బీఆర్ఎస్ నేత జాకీర్ పాల్గొన్నారు.

## సుస్థిరాభివృద్ధి సాధించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: ఆధునిక సాంకేతికతతో సుస్థిరాభివృద్ధి దిశగా విద్యార్థులు, యువత ముందడుగు వేయాలని ఓయూ వీసీ ప్రొఫెసర్ మొలుగరం కుమార్ పిలుపునిచ్చారు. 79వ ఐక్యరాజ్యసమితి దినోత్సవం ఓయూ ప్రధాన గ్రంథాలయంలో 'ఫ్రమ్ క్లిక్స్ టు ప్రోగ్రెస్: యూత్ డిజిటల్ పాత్‌వేస్ ఫర్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్-2024' అంశంతో నిర్వహించిన వేడుకలకు వీసీ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సమస్యలున్న చోటే సామర్థ్యం పెంచుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. యువత శక్తివంతమయ్యేందుకు, సవాళ్లను అధిగమించేందుకు, సమగ్ర పరిష్కారాల సాధనకు డిజిటల్ వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. లైబ్రెరీని విజ్ఞాన ఆలయంగా పోల్చారు. ఓయూ లైబ్రెరీని డిజిటల్ లైబ్రెరీగా ఆధునికీకరించేందుకు అవసరమైన ప్రతిపాదన సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఓయూ లైబ్రెరీలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. సమావేశంలో ఓయూ యూజీసీ ఎఫైర్స్ డీన్ ప్రొఫెసర్ జి.మల్లేశం కీలకోపన్యాసం చేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ అచలా మునిగల్, కోఆర్డినేటర్లు ప్రొఫెసర్ ఎస్.యాదగిరి, ప్రొఫెసర్ ఎ.చక్రవర్తి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డీన్లు, డైరెక్టర్లు, అధ్యాపకులు, లైబ్రెరీ సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
I.A.No. 567 OF 2023
IN
O.S.No. 41 OF 2023
BETWEEN:
MOHAMMED RAFIUDDIN ...PETITIONER/ PLAINTIFF
AND
M/s.ZOLTAN INFRA DEVELOPERS PVT.LTD., & 5 Others ...RESPONDENTS/DEFENDANTS
TO,
PROPOSED D8.
MOHAMMED ABDUL HANEEF RIZWAN,
S/o.Mohammed Abdul Bari,
Aged about 38 Years,
Occ:Private Employee,
R/o.H.No.1-5-6/30, K.N.Colony,
Musheerabad, Hyderabad
NOTICE
Please take notice that the Plaintiff herein had filed the above Suit for Specific Performance and Partition. Whereas an Interlocutory Application is also filed with I.A.No.567 of 2023 seeking to Implead you the addressee as Proposed D-8. The above I.A.No.567 of 2023 in O.A.No.41 of 2023 is posted to 05.11.2024 by the Hon'ble Court for your appearance.
Hence, make it convenient to appear before the Hon'ble IV Additional District Judge, Ranga Reddy District, Hyderabad at L.B.Nagar on 05.11.2024 at 10:30 a.m. either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE,
[BY ORDER OF THE COURT]
Sd/- SUJITH JAISWAL, Advocate
#G1, Saraswathi Residency, 3-4-340/1, Barkathpura, Hyderabad-500027
Mobile No. 764-999-9999